నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం09 జనవరి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు





# అంబేద్కర్ ఆశలకు అనుగుణంగా పనిచేయాలి : ఎంపీ ఆదాల

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు కనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని వి ఆర్ సి సెంటర్ లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణ మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఈ నెల 19వ తేదీ ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రజలు ఈరోజు సుఖశాంతులతో పాటు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పొందుతున్నారంటే అంబేద్కర్ చేసిన కృషివల్లే అన్నారు. అందరూ భాగస్వాములు కావాలి.. కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ మాట్లాడుతూ అంబే ద్కర్ సామాజిక న్యాయ శిల్పం ఆవిష్కరణ సందర్భంగా ఈ నెల 12 వరకు ప్రజల లో చైతన్యం తీసుకు రావడానికి జిల్లాలోఅనేక కార్య క్రమాలను నిర్వ హిస్తున్నా వున్నారు. ఈ కార్యక్రమాలలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక న్యాయ కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నిమండలాలలో, గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను పరిశు భ్రం చేసి పూల మాలలతో అలంకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో ఈనెల 19వ తేదీన అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా జిల్లాలోని మండలాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు sc st ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో 5600 ఎకరాల భూ పంపిణీ..

## - మంత్రి కాకాణి..




**పొదలకూరు మేజర్ న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో అయిదు వేలా 600 ఎకరాలను భూ పంపిణీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజల వద్ద నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 90 శాతానికి పైగా రెవిన్యూ సమస్యలు కొలిక్కి రావడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాల వల్ల చిన్నపాటి ఇబ్బందులు ఉన్నా ..వాటిని అధిగమిస్తామన్నారు. రైతు భూయాజమాన్య హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భూ సమస్యలపై, భూ పంపిణీ పై అవగాహన లేని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, భూ పంపిణీలో అవకతవకలు జరిగాయనడం విడ్డూరంగా ఉందన్నారు. కాసులు సంపాదించుకోవడం, తప్ప సమస్యలు పరిష్కరించడం సోమిరెడ్డికి చేతకాదన్నారు. అన్నారు. రైతులకు ఏ విధంగా, ఎన్ని రకాలుగా పట్టాలిస్తారో కూడా సోమిరెడ్డికి తెలియదని విమర్శించారు. పేదవాడికి పెద్ద ఎత్తున భూ పంపిణీ జరుగుతుంటే సోమిరెడ్డి దాన్ని ఓర్చుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. భూ పంపిణీ కోసం వీఆర్వో నుంచి

మిగతా 2లో

# కలెక్టరేట్ ముందు దంపతుల ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణం ముందు సోమవారం ఓ దంపతులు ఆత్మహత్య ప్రయత్నం చేశారు. గత 40 సంవత్సరాలుగా ఉంటున్న తమ ఇంటిని అన్యాయంగా కూల్చివేశారని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు దేవరపాలెం పంచాయతీకి చెందిన మర్ల పాటి మురళి, శిరీష దంపతులు డీజిల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశారు. డీకేటి పట్టా పేరుతో తమ గృహాన్ని

మిగతా 2లో



# ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి అధోగతిగా మారింది.

**రైతు కన్నీరు ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినబడటం లేదు.**

**రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయి.**

**తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోలేదు.**

**బడ్జెట్ లో పెట్టిన 3 వేల కోట్ల డిసాస్టర్ ఫండ్ ఏమైంది.**

**రాష్ట్రానికి ఇర్రిపేరబుల్ డ్యామేజ్ జరిగింది.**

**జగన్ మోహన్ రెడ్డి ని నమ్మి రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదు.**

**- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**




**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నెల్లూరు నగరంలోని హరనాథపురం లో గల వారి నివాసంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ..ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి అధోగతిగా మారిందని రైతులకన్నీరు ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినపడటం లేదని జగనన్న వస్తే వర్షాలు వస్తాయని ప్రగల్భాలు పలికారని రాష్ట్ర పరిస్థితి అతివృష్టి అనావృష్టిల తయారైందని అన్నారు.వాతావరణ మార్పులు ప్రభుత్వ పాలసీలతో రైతులు ఎంతో నష్టపోతున్నారని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్ర రాష్ట్రం రెండో స్థానంలో రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో ఉందని భారతదేశానికి 63% జీడీపీ రైతుల ద్వారానే వస్తుందని అన్నారు.రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయని రైతులకు అందాల్సినవి ఏవి వైసిపి ప్రభుత్వం లో అందటం లేదని రైతులకు యూరియా కోసం క్యూ లో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.తుఫానులో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోలేదని బడ్జెట్లో పెట్టిన మూడు వేల కోట్ల డిసాస్టర్ ఫండ్ ఏమైందని ప్రశ్నించారు...టిడిపి హయాంలో 75 శాతం పూర్తిచేసిన పోలవరాన్ని వైసిపి పూర్తి చేయలేక పోయిందని కనీసం పంటకాలు వల పూడికలు తీసిన పాపాన కూడా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలకు అన్నం పెట్టే అన్న కాంటీన్ రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి రైతులను ఏం ఆదుకుంటారని ఎద్దేవా చేశారు. పక్క రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిన గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన క్యాంటీన్ కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా షీర్ వాల్ టెక్నాలజీతో అత్యాధునిక వసతులతో తొమిది లక్షల ఇళ్లు నిర్మించామని వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఇంటిని కూడా వారికి ఇవ్వలేదని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డిని నమ్మి పరిశ్రమలు రాష్ట్రానికి రావటం లేదని వచ్చిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోతున్నాయని అన్నారు.లూలు, అదాని డేటా సెంటర్ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ రామాయపట్నం పేపర్ మిల్ లాంటి పరిశ్రమలు ఎన్నో తరలిపోయాయని అవి ఆంధ్ర రాష్ట్రంలో ఉండి ఉంటే నిరుద్యోగ సమస్య ఉండేది కాదని పేర్కొన్నారుజగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యేలనే కాదు తన నీడను కూడా నమ్మే పరిస్థితిలో లేడని, రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి కాపాడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.రాష్ట్రానికి ఇర్రీపేరబుల్ డ్యామేజ్ జరిగిందని, రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర ప్రజల పరిస్థితి బాగుపడాలంటే అనుభవం ఉన్న వ్యక్తి నీ ఎన్నుకోవాలని సూచించారు...

# సర్వేపల్లిలో 5600 ఎకరాల భూ పంపిణీ..





జిల్లా కలెక్టర్ దాకా ఎక్కువ సమయం గడిపి పేదలకు, రైతులకు న్యాయం చేస్తున్నారని తెలిపారు.సోమిరెడ్డి రైతులకు మేలు జరుగుతుంటే భరించలేక ఏదో ఒక విధంగా పంపిణీని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నా డని దుయ్యబట్టారు. సోమిరెడ్డి ఇక రెండు మూడు నెలలేనని కలలు కంటున్నాడని .. ఈసారి కూడా ఓటమిపాలవుతాడన్నారు. ఓటమిలో డబల్ హ్యాట్రిక్ సాధించబోతున్నాడని పేర్కొన్నారు. సోమిరెడ్డి తన రికార్డును ఆయనే బ్రేక్ చేసుకుంటాడని వ్యంగ్యంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు దంపతుల ఆత్మహత్యాయత్నం



ధ్వంసం చేశారని దీనితో గత ఆరు నెలలుగా రహదారిపై కట్టు బట్టలతో ఉంటున్నామని ఆ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న కనీస స్పందన లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. దంపతులు ఆత్మహత్యాయత్నం చేయడంతో అక్కడ పోలీస్ అధికారులు వారికి సర్ది చెప్పారు అనంతరం డిఆర్ఓ లావణ్య సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు

# నగరంలో హెూరెత్తిన జనసేన జెండా





**- ఒకేసారి 28 డివిజన్లలో జనం కోసం జనసేన .**

**- పలు చోట్ల పాల్గొన్న మనుక్రాంత్‌రెడ్డి,సుజయ్‌బాబులు**

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో సోమవారం జనసేన జెండా రెపరెపలాడింది. ఏ వీధి చూసినా .. ఏ ప్రాంతం చూసినా జనసేన జెండాలే కనిపించాయి. నెల్లూరు నగరంలో ఒకేసారి 28 డివిజన్లలో ఆయా డివిజన్ ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో జనం కోసం జ నసేన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని 3,14, 54,తదితర వార్డుల్లో జనసేన జి ల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న స మస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలు ఆరా తీశారు. నాలుగ న్నరేళ్లలో ఈ వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి , అక్రమాలు, దౌర్జన్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అ త్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. నెల్లూరు నగరంలో ఎక్కడ చూసినా జనం కోసం జనసేన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. అంగన్‌వాడీలు,మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే వారి సమస్యలు పట్టించుకోకుండా బెదిరింపు చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. వారిపై ఎస్మా చట్టం తీసుకురావడం సిగ్గు చేటన్నారు. త్వరలోనే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్. ఆలియా,నాయకులు సుల్తాన్, అజయ్,శ్రీకాంత్, డివిజన్ ఇన్ చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

### రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం, చింతవరం గ్రామములోని "రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్" లో సంక్రాంతి సంభరాలు ఘనం గా జరుపుకొన్నారు. సంక్రాంతి సభరాలలో భాగంగా విద్యార్థులు ముగ్గులు వేసి గొబ్బెమ్మను పెట్టి వివిధ సాంసకృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య సంక్రాంతి పండగల యొక్క విశిష్ఠతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమములో స్కూల్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకటసుబ్బయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయినిలు మరియు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ద

### అంబేద్కర్ ఆశయాలను అందరు పాటించాలి..

### తాసిల్దార్ నాగరాజు.. ఎంపీడీవో గోపి..



సంగం. మేజర్ న్యూస్. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు అనుచరించాలని మండల తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో గోపి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారులు జన్ భాగిదారి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనవరి 19వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. విద్యార్థుల తో కలిసి రాజ్యాంగ ప్రవేశ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, , వైసీపీ సీనియర్ నాయకులు నాయకులుకె. రఘునాథ్ రెడ్డి, ఎంఈఓ లు జానకిరామ్, మల్లయ్య ,వైద్యాధికారి శ్రీనివాసులు రెడ్డి, దళిత నాయకులు కృష్ణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పాఠశాలలో ముందస్తు భోగి వేడుకలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని సరస్వతి ఉన్నత పాఠశాల నందు ముందస్తు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ పోలు అంకిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినులు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు అవి ఎంతో చూడముచ్చటగా ఉన్నాయి అలాగే ముందుగా తాటాకులను సేకరించి భోగి మంటలు వేశారు విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు

## ఠాగూర్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు






**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోనిఠాగూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కే దొరసామిరెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సంక్రాంతి వేడుకలలోవిద్యార్థులందరూ సాంప్రదాయ వస్త్రాలు ధరించి పాఠశాలకు విచ్చేయడం జరిగింది సంక్రాంతి శోభను తెలియజేసే విధంగా ఠాగూర్ పాఠశాల ఉపాధ్యాయునులు పాఠశాల గేటు ముందు ప్రత్యేకంగా రంగవల్లులను తీర్చిదిద్దారు అనంతరం ప్లే క్లాస్ నుండి యూకేజీ వరకు విద్యార్థులకు భోగి పళ్ళు పోయడం జరిగింది. తరువాత మన సాంప్రదాయం ఉట్టి పడే విధంగా గంగిరెద్దు వేషధారణ సోది చెప్పే విధానము హరిదాసు జంగం దేవర వేషాలతో విద్యార్థులు మన సాంప్రదాయాన్ని తెలియజేయడం జరిగింది ఆ తర్వాత విద్యార్థులు సంక్రాంతి పాటలతో నృత్య ప్రదర్శన నిర్వహించారు అలాగే విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి అనంతరం భోగి మంటను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఈస్ట్ వుడ్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు భోగి వేడుకలు






**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం బొమ్మరాల చెరువు గ్రామ సమీపంలో ఉన్న ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాలలో సోమవారం ఘనంగా భోగి ముందస్తు వేడుకలను నిర్వహించారు ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు డి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ముందుగా కృష్ణ మందిరాన్ని ఏర్పాటు చేసి కృష్ణ విగ్రహాన్ని ఉంచి రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు భోగి పొంగలని నైవేద్యంగా తయారు చేశారు విద్యార్థులు అందరూ సంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరయ్యారు ఆ దుస్తులను మన పెద్దలు ఎలా ఉన్నారా అనిపించేంతగా ఉంది విద్యార్థులు పండుగ సందర్భంలో వచ్చే హరిదాసులను గుర్తు చేసే విధంగా హరిదాసు వేషధారణలో చిన్నారులు ఎంతో ముచ్చట గొలుపేలా ముస్తాబయ్యారు చిన్నతనం నుంచి మన సంప్రదాయాలు ఆచారాలు కట్టుబాట్లను అలవర్చుకునే విధంగా వారి వేషధారణ అలవారింది బాలురు గాలిపటాలను ఎగురవేయడంలో ఎంతో ఉత్సాహంతో కేరింతలు కొట్టారు అలాగే బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ విజేతను ఎంపిక చేశారు చివరిగా దైవ ప్రసాదాన్ని విద్యార్థులు అందరికీ పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కోటిరెడ్డి వంశీ శ్రీనివాసులు జయరామిరెడ్డి మరియు ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయ బృందం ఉన్నారు

## ఏఎస్ పేటలో జన్ భాగీధర్ కార్యక్రమం






**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం జన్ భాగీధార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు జన్ భాగీధర్ కార్యక్రమం లో భాగంగా విజయవాడ స్వరాజ్ మైదానంలో ఈనెల 19 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహం ఏర్పాటు చేయనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు సోమవారంనుండి వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మేరకు ఏఎస్ పేట మండలంలోని అన్ని పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల అలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అలాగేగ్రామాలలో వున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నాయకులు ప్రజలు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామూహిక రాజ్యాంగ ప్రవేశిక పఠనం చేయడం జరిగింది. విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు సామాజిక న్యాయం అనే అంశం పై వ్యాస రచన,వ్యకృత్వం, చిత్రాలేఖన పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి లక్ష్మీ నరసింహ ఎంఈఓ ఎం జ్యోతి ఎంఈఓ డి సాయి ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అలాగే కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**CHANGE OF NAME**

I, ATUL KUMAR JAIN SHREYANS JAIN S/o BABULAL ATUL KUMAR JAIN (Old Name) Bearing Passport No.M3006966 resident of D.No. 18-234, 2nd Floor, SP Paradise, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SHREYANS JAIN S/o ATUL JAIN (New Name)**

**CHANGE OF NAME**

I, ATUL KUMAR JAIN SHREYA D/o BABULAL ATUL KUMAR JAIN (Old Name) Bearing Passport No. M2889757 resident of D.No. 18-234, 2nd Floor, SP Paradise, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SHREYA JAIN D/o ATUL JAIN** (New Name).

**CHANGE OF NAME**

I, BABULAL ATUL KUMAR JAIN (Old Name) resident of D.No. 18-234, 2nd Floor, SP Paradise, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **ATUL JAIN S/o BABULAL SAKAL CHAND (New Name).**

**CHANGE OF NAME**

I, SHILPA ATUL KUMAR JAIN W/o ATUL JAIN (Old Name) resident of D.No. 18-234, 2nd Floor, SP Paradise, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SHILPA JAIN W/o ATUL JAIN (New Name).**

## విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని రాణించాలని, ఉజ్వలభవిష్యత్తు పొందాలని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమటుచేస్తుందన్నారు. వాటన్నింటిని వినియోగించుకొని ఉన్నతశిఖరాలు చేరుకోవాలని వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఎంయివో నజీర్‌బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీభవనాల నిర్మాణాలకు మోక్షంలేదా...



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో నిధులకొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, పూర్తియిన భవనాలు వివిద కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం అనాదిగా ఆనవాయితీగా ఉంది. మండలంలోని నువ్వురుపాడు అరుందతీయకాలనీలో గత నాలుగేళ్లుగా ముళ్ళచెట్ల మద్య ఒక అర్ధాంతరనిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వురుపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, నాగులపాడు,చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదేమాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి 7లక్షల రూపాయలవంతున మంజూరు కాగా శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబుతుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బి అతిథిగృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాలభవనాల నిర్మాణాలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతానుపల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12సంవత్సరాలుగా శ్లాబ్‌లెవల్‌లో దర్శినమిస్తోంది. ఈవిషయమై అధికారులతో మేజర్‌న్యూస్ మాట్లాడగా ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేవామని తెలుపగా తమవంతుగా ఏయి ద్వారా ఏఏ భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

# అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలి



### -కక్షసాధింపు విడనాడాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, అంగన్‌వాడీలపట్ల కక్షసాధింపు విడనాడాలని అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.ఆత్మకూరులో.అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు సోమవారానికి 28వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము 28రోజులుగా నిరవధికసమ్మె చేస్తున్నామని, అయినా ముఖ్యమంత్రి స్పందించడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు రోజుకొకతరహాలో వినూత్నతరహా నిరసనలు సాగిస్తున్నారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తిస్తున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు..అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు సెక్టారు లీడర్ రమణమ్మ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, తదిరులు ప్రసంగించారు. నిరవధికసమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమని, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , కనీసవేతనాలివ్వాలని పదేపదే అంగన్‌వాడీలు కోరుతూ న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని ప్రాధేయపడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించడంతో సరి...







### -లక్ష్యంగురించి యోచించడం లేదుమరి....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో అవసరమున్న కార్యాలయాలకు, సిబ్బందికి భవనాలు, క్వార్టర్లు ఉండవు, అక్కరలేని చోట్ల భవనాలు నిర్మిస్తారు, నిర్మించిన భవనాలు వినియోగంలో లేకున్నా పట్టించుకోరు అనేది సర్వసాధారణమైంది. లక్షల రూపాయలు వెచ్చించడమే తప్ప వాటిని వినియోగిస్తున్నారా లేదా, లక్ష్యం నెరవేరుతుందాలేదా, వినియోగించకుంటే కారణాలు ఏమిటి, అక్కరలేకుంటే ఎందుకు నిర్మించారు అనే విషయాలగురించి పాలకులు కానీ, ఉన్నతాధికారులు కానీ ఏమాత్రం పట్టించకునే పరిస్థితే లేదు. నివాసాలకు నిర్మాణాభవనాలు లేక పలువురు ఇబ్బందిపడుతుండగా నిర్మించిన ఇళ్ళలో ఉద్యోగులు చేరకుండా నిరుపయోగమవుతున్న దృశ్యాలు పలుచోట్ల దర్శనమిస్తుంటాయి. అలాంటి ఆత్మకూరు ఫారెస్ట్ కార్యాలయం వద్ద, నెల్లూరుపాళెం వద్ద శిథిలమవుతూ దర్శనమిస్తున్నాయి. 1978లో నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం చెక్‌పోస్ట్ వద్ద 10లక్షల రూపాయల వ్యయంతో క్వార్టర్లు నిర్మించారు. అప్పటి అటవీశాఖ కన్సర్వేటర్ సి.మురళీధరరావు, డిఎఫ్‌వో ఎస్.ఎస్.శ్రీధర్‌ల చేతులమీదుగా ఈ క్వార్టర్లను ప్రారంభించారు. సర్వాంగ సుందరంగా ఈ భవనాలు నిర్మించగా ఒక్కరోజు కూడా ఉద్యోగులు అక్కడ నివాసాలున్న పాపానపోలేదు. అప్పటి అటవీక్షేత్రాధికారి సి.వేణుగోపాల్‌రావు ప్రత్యేకంగా కృషి చేసి ఈ భవనాలను మంజూరు చేయించారు. ఇక ఆత్మకూరు పట్టణంలోని అటవీకార్యాలయంలో కూడా అధికారులకు, సిబ్బందికి క్వార్టర్లు నిర్మించారు. అప్పట్లో అధికారులు మాత్రం ఒకరిద్దరు నివాసాలుండేవారు సిబ్బందిమాత్రం ఇక్కడ నివాసాలున్న దాఖలాలు లేవు. ఏదేమైనా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన క్వార్టర్లు మాత్రం నిరుపయోగమై శిథిలమయ్యా.యి. ఆ భవనాలకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తెచ్చేందుకు ఎవరూ కృషిచేయలేదు. పూర్తిగా శిథిలమై లక్షలాది రూపాయల వ్యయం బూడిదలో పోసిన పన్నీరుచందంగా ఉంది. కనీసం ఆ భవనాలను తొలగించి స్థలాలు చదునుచేసి నూతనంగా క్వార్టర్లు నిర్మించే చర్యలు తీసుకోవడం లేదు. నిర్మిస్తే అక్కడ సిబ్బంది నివాసాలుంటారన్న భరోసా లేనందునే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరి వ్యాఖ్యలు ఎలా ఉన్నా ప్రభుత్వపరంగా ఏదోఒక చర్యలకు దృష్టిసారించాల్సిన అవసరం మాత్రం ఉంది.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె.



**కావలి మేజర్ న్యూస్:**మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 14 రోజుకు చేరింది.ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు పట్టణంలో భిక్షాటన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడం ఏ మేరకు న్యాయమని మాకు వచ్చిన తక్కువ జీతాలతో ఇంటి అద్దెలు పెరిగిన ధరలతో వచ్చే జీతాలు చాలక అప్పులు చేసుకుంటున్నామని ముఖ్యమంత్రి ఇచ్చిన పర్మినెంట్ హామీ ఇప్పటివరకు అమలు చేయలేదని పనికి తగిన జీతాలు కూడా ఇవ్వడం లేదని పని భారం మాత్రం ప్రభుత్వం మాపై పెంచిందని మా డిమాండ్లను పరిష్కరించకుండా ఉన్నందుకే సమ్మె చేస్తున్నామని ఇప్పటికైనా ముఖ్యమంత్రి మాకిచ్చిన పర్మినెంట్ హామీని అమలు చేయాలని అంతవరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి పెంచలయ్య, పోలయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్ ,ఒంగోలు రమేష్, ఆనందరావు, బాబు, మహిళ నాయకులు జ్యోతి, రాజేశ్వరి ,అనిత, నారాయణమ్మ, సుకన్య, తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఏసీ కూరగాయల

## మార్కెట్లో చైర్మన్ పేర్నాటి సుడిగాలి పర్యటన



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు నగరంలోని ప్రధాన ఏసీ కూరగాయల మార్కెట్లో ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మార్కెట్లోని దుకాణాల సముదాయాలను చైర్మన్ పేర్నటి సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా మార్కెట్ పరిశుభ్రతను చైర్మన్ పరిశీలించారు. మార్కెట్లో నిబంధనలకు విరుద్ధంగా పార్క్ చేసి ఉన్న వాహనాలను అక్కడి నుండి తొలగించాలని సిబ్బందిని చైర్మన్ పేర్నాటి ఆదేశించారు. అలాగే అడ్డదిడ్డంగా ఉన్న దుకాణాలను వరుస క్రమంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఎల్ సి

**వింజమూరు మేజర్ న్యూస్** అంగన్వాడీ కార్యకర్తలు గత 28 రోజులు గా చేస్తున్న సమ్మెకు సోమవారం తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసిన మరియు ఏపీటీఎఫ్ ప్రతినిధి ఎల్ సి రమణారెడ్డి మద్దతు ప్రకటించారు ఆయన వింజమూరు వచ్చిన సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు ఆయన వారికి సంఘీభావాన్ని ప్రకటిస్తూ వారి ఉద్దేశించి మాట్లాడారు ఇప్పటికి 28 రోజులుగా అక్కా చెల్లెలు వారి జీవితాలలో ఫణంగా పెట్టి రోడ్డుపై పడి ధర్నాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు అంతే కాకుండా వారి హక్కులను కాలరాసే ఎస్ మార్చటానికి ఉపయోగించడం ఈ ప్రభుత్వానికి పతనమయ్యేందుకు నాంది అని పేర్కొన్నారు ఆడపడుచుల కన్నీరు తుడవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కా చెల్లెళ్ల ను కన్నీళ్ళ పర్యంతం చేస్తున్నారన్నారు పిచ్చకపై బ్రహ్మాస్త్రం వేసినట్లుగా అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం ఉపయోగించడం దారుణమన్నారు.

వారికి ఆయన ధైర్యం చెబుతూ ఎస్మా చట్టం మీకు వర్తించదని మీ కార్యక్రమానికి ఎప్పుడూ ఉద్యోగ సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి వారి న్యాయమైన కోర్కెలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆ విధంగా చేయని యెడల ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులతో రాష్ట్రస్థాయి కార్యాచరణ రూపొందించి మరింత విజృంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోటి విశ్రాంత ఉద్యోగులు బీసీ సంఘ నాయకులు ఉన్నారు

# కావలిలో ఘనంగా జన్ భగీదారి కార్యక్రమం. పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో సోమవారం జన్ భగీదారి కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు మొదటిగా కావలి ఉదయగిరి బ్రిడ్జి కూడాల్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు కావలి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయవాడలోనే స్వరాజ్ మైదానంలో 125 అడుగుల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అందరి చేత ప్రమాణం చేయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జనవరి ఎనిమిదో తేదీ నుండి 19వ తేదీ వరకు అంబేద్కర్ వారోత్సవాలు జరపాలి అని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని కావలి పట్టణంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ కావలి పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వెంకట్ నారాయణ, గ్రంధం ప్రసన్నాంజనేయులు, రాజశేఖర్,పరుసు మాల్యాద్రి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది పొదుపు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాలను కాపాడండి?





### నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

### అందజేసిన టిడిపి నాయకులు

### ప్రభుత్వ స్థలం ప్రైవేట్ పరం కాకుండా కాపాడి

### మున్సిపాలిటీకి ఆదాయ వనరు గా మార్చండి పట్టణ

### అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి.

### పెసల గంగా ప్రసాద్ డిమాండ్.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద గల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి ప్రైవేటుపరం కాకుండా కాపాడి, మున్సిపాలిటీ ఆ ప్రాంతంలో దుకాణ సముదాయాన్ని నిర్మించడం ద్వారా ఆదాయ వనరుగా మార్చాలని నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కందల కృష్ణారెడ్డి మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరముల నుంచి పాత బస్టాండ్ వద్ద గల ప్రాంతంలో సంచార జాతుల వారు చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటూ నివసిస్తున్నారని, ఆ ప్రాంత వెనకవైపు గల స్థల యజమాని ప్రోద్బలంతో అధికారులు సంచార జాతుల వారిని బలవంతంగా ఖాళీ చేయించి ప్రైవేటు వ్యక్తి ప్రయోజనాలను కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ను సాగుగా చూపుతున్న అధికారులు ఆ తీర్పులో ఏముందో అర్థం చేసుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పులో ప్రైవేటు స్థల యజమానికి దారి మాత్రం చూపాలని ఉందని అంతేగాని కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని అప్పనంగా అప్పజెప్పమని తీర్పులో లేదని ఆయన పేర్కొన్నారు. గతంలో సంచార జాతుల వారికి స్థానిక శాసనసభ్యులు అక్కడ దుకాణ సముదాయాన్ని నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని మరియు ఆల్ పార్టీ మీటింగ్ లో కూడా తీసుకున్న నిర్ణయాన్ని విస్మరించి నేడు ప్రైవేటు వ్యక్తులకు కొమ్ము కాయడం తగదని, ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి అక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకోకపోతే రేపటి నుంచి నిరసన దీక్షలో ప్రారంభిస్తామని కందల కృష్ణారెడ్డి హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులతో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు సదరు స్థలంలో జరుగుతున్న పనులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం . ఎస్సీ సెల్ నాయకుడు పసల గంగా ప్రసాద్, ఇమ్మిడిచెట్టి వెంకటేశ్వర్లు సులేమాన్ మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షణకరువైన ఐసిడిఎస్ కార్యాలయం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ కార్యాలయ భవనాలకు రక్షణ కరువైంది. అక్కడ పనిచేసే వారికి అసౌకర్యంగా ఉంటోంది. నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం వద్ద ఐసిడిఎస్ కార్యాలయ పక్కాభవనాలను నిర్మించి గత ఏడాది ప్రారంభించారు. సిడిపివో ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది అక్కడ విధులు నిర్వహిస్తుంటారు. తరచూ ఈప్రాజెక్టు పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశాలు నిర్వహిస్తుంటారు.అయితే ఈభవనాలకు చుట్టూరా ప్రహరీగోడ నిర్మించనందున నిత్యం పశువులు, గొర్రెలు, మేకలు విచ్చలవిడిగా సంచరిస్తుంటాయి. చుట్టూరా కంపచెట్లు ఉండడం, ప్రహరీలేనందున విషజంతువుల సంచారం కూడా ఉంటుంది. ఆవరణ చదునులేక, కనీసం అనుసంధాన రహదారిని పటిష్టంగా నిర్మించనందున ఇబ్బందికరంగా ఉంటోంది. ఉన్నతాధికారులు ఈపరిస్థితిని గమనించి వెంటనే ఈకార్యాలయ భవనాలకు ప్రహరీగోడ నిర్మించాల్సిన అవసరం, ఆవరణ చదునుచేసి, అనుసంధానరహదారిని చక్కబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళులు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిఆయా క్రీడలకు సంబంధించిన కిట్లను అందించారు. అదేవిధంగా జన్ బగీదరీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నెల్లూరు రూరల్ ఎంపీపీ కార్యాలయంలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. యువతి యువకుల్లో దాగివున్న క్రీడ ప్రతిభను వెలిగి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రతిష్టాత్మకంగా పోటీలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. క్రీడలను ప్రోత్సహించేందుకు, గ్రామీణ క్రీడాకారులకు తోడ్పాటు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సమర్థవంతంగా జరుగుతున్నాయి.

## భారత దేశ ప్రజల ఆరాధ్య దేవుడు గా భావించబడుతున్న డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్



**వాకాడు మేజర్ న్యూస్** భారత దేశం లో వుండే అన్ని వర్గాల ప్రజలు ఆరాధ్య దేవుడు గా భావించే డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కు సీఎం వై యస్ జగన్మోహన్ రెడ్డి ఒక అరుదైన గౌరవం తీసుకొచ్చారని వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. వాకాడు మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ

విజయవాడ లో ఈ నెల 19 వ తేదిన బి ఆర్ అంబెడ్కర్ జ్ఞాపకార్ధంగా స్మృతి వనంను సీఎం జగమోహన్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమం విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ తోట గోపినాధ్,వాకాడు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య సర్పంచ్ లు,వై కా పా నాయకులుదువ్వూరు మధు సూదన రెడ్డి,బి వెంకట రత్నం, దువ్వూరు విజయ భాస్కర్,ఏనుగు సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరులో జనసేన విజయ యాత్ర.



**ముత్తుకూరు, జనవరి 8 (మేజర్ న్యూస్)** జనసేన, తెలుగుదేశం పార్టీల విజయ యాత్ర రెండవ రోజైన సోమవారం ముత్తుకూరులో జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జనసైనికులు నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాలలో ప్రజలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ విజయయాత్ర కొనసాగించారు. న్యాయం జరగలేదు. అన్ని కులాల వారు ఓట్లు వేస్తేనే ప్రభుత్వం ఏర్పడిందన్న నగ్న సత్యాన్ని పాలకులు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు సూచించారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం జనసేన పార్టీల్ని గెలిపించి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ విజయలక్ష్మి, మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, సుమన్, మస్తాన్, మురళి, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### " శ్రీ వివేకానంద పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు "

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపల్ మద్దూరి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన తెలుగువారికి పెద్ద పండుగని , ఇది రైతుల పండుగని మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత మనకు ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు వివిధ రకాలైన వేషధారణలతో అబ్బురపరిచారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,.



విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



**కోట, మేజర్ న్యూస్** కోట పంచాయతి కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శ్రీశిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆద్వర్యంలో సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అల్లం రమణయ్య మీడియాతో మాట్లాడుతూ 2002వ సంవతరం నుండి దాతల దాతృ త్వంతో నిరుపేదలకు తమ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందుకు సహకరించిన దాతలకు రుణపడి ఉన్నామన్నారు. హైదరాబాద్ కు చెందిన చలంచర్ల ప్రభాకర్ రావు జ్ఞాపకార్ధంగా వారి కుమారులు సుబ్రహ్మణ్య కుమార్, వేణుగోపాల్ దాతృత్వంతో పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ ,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు, శ్రీ శిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య చేతులు మీదుగా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలలో దాతలు భాగస్వామ్యం కావాలని అల్లం రమణయ్య కోరారు కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాకాడు లో రామ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు గ్రామం లో గ్రామ సచివాలయం వద్ద సోమవారం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వాకాడు సర్పంచ్ వెంకట రత్నమ్మ,ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డిలు బర్త్ డే కేక్ కోసి రామ్ కుమార్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వాకాడు సచివాలయం పరిధిలో కొత్త పెన్షన్ లు ను లబ్ధిదారులు కు సర్పంచ్, ఉప సర్పంచ్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో వాకాడు గ్రామ సర్పంచ్ వెంకట రత్నమ్మ, మాజీ సర్పంచ్ దువ్వూరు భార్గవ్ రామ్,నెల్లూరు పెంచల రెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి,ఎల్లంటి శివారెడ్డి, వాకాటి రవి,తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంలో పింఛన్లు పంపిణీ.

### హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.



**ముత్తుకూరు ,జనవరి 8 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి పెంచిన పింఛన్ సొమ్ములను పంపిణీ కార్యక్రమం చేపట్టింది. సోమవారం బ్రహ్మ దేవం గ్రామపంచాయతీలో అధికార పార్టీ నాయకులు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములు అందజేశారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి 3000 వేల రూపాయలు వంతున 783 మందికి పింఛన్ నగదు ఇవ్వడం జరిగింది. మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మైనార్టీ నాయకులు మస్తాన్, ఎంపిటిసి సభ్యులతో పాటు గ్రామ సచివాలయం డి డి ఓ వాసుదేవరావు, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలక పార్టీ నాయకులు మాట్లాడారు. రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సామాజిక పింఛన్లు పెంచడం ఒక పెద్ద గొప్పతనం అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వైకాపా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**దక్కిలి మేజర్ న్యూస్:** నేటి నుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవు దినాలు ఇవ్వడం జరిగింది . అందులో భాగంగా మండలంలోని వెంకటేశ్వరపురం గిరిజన ప్రాథమిక పాఠశాల యందు సంక్రాంతి ముందస్తు సంబరాలను విద్యార్థులు జరుపుకోవడం జరిగింది. భోగి మంటని వేసి సాంప్రదాయ పాటలు పాడటం, భజనలు, పతాంగులు ఎగరవేశారు. ఈ సంబరాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల. పెంచలయ్య, పిచ్చుక తేజో వర్మలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ముమ్మడి సుబ్బారావు.







**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్ ఆర్ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి జిల్లా ఓజిలి మండలం వెంకటరెడ్డి పాలెం పంచాయితీ, కొండవల్లిపాడు పంచాయతీల లో నీ మహిళలకు సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మహిళల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గూర్చి ఆర్ఆర్ హెచ్పీ గ్యాస్ నిర్వహకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్ మహిళలకు క్షుణ్ణంగా వివరించారు. ఉజ్వలా పథకం కింద అర్హులైన160 మంది పేద మహిళల ను గుర్తించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు వెంకటరెడ్డి పాలెం గ్రామంలో 9 మంది మహిళలకు అలాగే కొండ వల్లిపాడు గ్రామంలోని 10మంది మహిళలకు ఉజ్వలా పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్ లు, స్టవ్ లు రెగ్యులేటర్ లను అందజేశారు. గ్యాస్ ను వాడే విధానంపై మహిళలకు అవగాహన కల్పించారు. పేద ప్రజల కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజనీకాంత్, ఈవోపీఆర్డి మోహన్, ఏపీజీబీ జిల్లా కోఆర్డినేటర్ కే. గురు స్వామి, ఏపిఎం నిర్మల, ఏపీవో ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్, ధరణి, ఓజిలి మండలం బిజెపి కన్వీనర్ ప్రసాద్, వైద్య, ఐసిడిఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అద్వాన్నపు రోడ్లకు మోక్షం కల్పించండి.... టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

## నెల్లూరు రూరల్ అద్వాన్నపు రోడ్లపై స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....**నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ములుముడి - తాటిపర్తి రోడ్డు మరియు గొల్లకందుకూరు - సజ్జాపురం రోడ్లకు టెండర్లు పిలిచి 5 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ధ్వజ మెత్తారు టెండర్లు పిలిచి 5 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు పనులు ఎందుకు ప్రారంభం కాలేదో అధికార పార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు ఈ రోడ్లగుండా కొత్తవెల్లంటి, గొల్లకందుకూరు, కందమూరు, సజ్జాపురం గ్రామాలకు పోవాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని గిరిదర్ రెడ్డి కోరారు, సోమవారం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు

జిల్లా జాయింట్ కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి, ఆర్ %�
ు% బి ఎస్.ఈ. గారితో మాట్లాడి సంక్రాతి పండగ తరువాత పనులు ప్రారంభిస్తారని చెప్పారని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు పనులు ప్రారంభిస్తే సంతోషం, లేకుంటే తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వచ్చినవెంటనే ఈ రోడ్లను వీలైనంత త్వరగా పూర్తిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు షంషుద్దీన్, నందిపాటి శ్యామ్, జహీర్, జాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు సోమవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యం. పెంచలయ్య ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం .పెంచలయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్ అసోసియేషన్ 2024 క్యాలెండర్ ను తీసుకొని రావడం సంతోషంగా ఉందని, క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు ప్రజలకు చెంతకు చేరాలా, వైద్య ఆరోగ్య సేవల పొందేలా ప్రజలను చైతన్య పరుచుటకు మీడియా అధికారులు కృషి చేయవలసినదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు బి. శ్రీనివాసరావు, డీఈఎంఓ కనక రత్నం, డిప్యూటీ డీఈఎంఓ డాక్టర్ ఎం రమేష్, డిపియంవో డాక్టర్ ప్రమోద్, ఏసిడిమియాలజిస్ కే రమేష్, డిపిఓ పెంచల రావు, ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు కిషోర్ కుమార్, శ్రీరామ క్రిష్ణ, కుమారి షైనీ, బాలాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరులో జనసేన విజయ యాత్ర.



**ముత్తుకూరు, జనవరి 8 (మేజర్ న్యూస్)** జనసేన, తెలుగుదేశం పార్టీల విజయ యాత్ర రెండవ రోజైన సోమవారం ముత్తుకూరులో జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జనసైనికులు నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాలలో ప్రజలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ విజయయాత్ర కొనసాగించారు. న్యాయం జరగలేదు. అన్ని కులాల వారు ఓట్లు వేస్తేనే ప్రభుత్వం ఏర్పడిందన్న నగ్న సత్యాన్ని పాలకులు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు సూచించారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం జనసేన పార్టీల్ని గెలిపించి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ విజయలక్ష్మి, మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, సుమన్, మస్తాన్, మురళి, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరం నడిబొడ్డున పాత నేరస్తుడు దారుణ హత్య.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని మద్రాస్ బస్టాండ్ వద్ద కూరగాయల మార్కెట్ పక్కనే గల రైతు బజారు లో ఒక యువకున్ని కొందరు స్నేహితులే కత్తులతో నరికగా కొన ఊపిరితో యువకుడునీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మరణించాడు,,హత్యకు గురయిన యువకుడు బుచ్చిరెడ్డి పాలెం కు చెందిన ఆటో తోలే యువకుడు గా అతని స్నేహితులు అందరూ కలిసి మార్కెట్ వద్దే మద్యం తాగి గొడవ పడినట్టు ఈ గొడవ కారణం గా ఆసిఫ్ ను కత్తులతో నరికనారు. నగరం నడి బొడ్డులో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశం లో అత్యంత కిరాతకంగా హత్య జరగడం తో ప్రజలు,మార్కెట్ లోని వారు బీతిల్లి పోయినారు.

## నీటిపారుదల శాఖ కార్యాలయంలో చోరీ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఆది వారం రాత్రి చోరీ జరిగినట్లు ఏఈ శ్రీనివాసులు తెలిపారు సోమవారం విధుల్లో భాగంగా కార్యాలయం రావడంతో కార్యాలయ తలుపులు పగలగొట్టి ఉండటంతో ఒకసారి కార్యాలయంలో ఎం బుక్కులు పరిశీలించుకుని రికార్డులన్నీ సక్రమంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు కార్యాలయంలో 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వ అందించిన మట్టి నమూనాలు తూకం వేసేందుకు అవసరమైన ఇనుప పరికరాలు అన్నిటిని ఒక గోతమ్ లో వేసుకొని తీసుకొని వెళ్లేందుకు వీలుగాక గోడ ప్రక్కన చెరువు భాగంలో పడేసి వెళ్లినట్లు ఆయన తెలిపారు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు

# ఎంపీ ఆదాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



## - వైసిపి నేత నూనె మల్లికార్జున్ యాదవ్

**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డికి వైసిపి నేత, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మినీ బైపాస్ లోని ఆదాల నివాసంలో ఎంపీ ని కలిసి పుష్పగుచ్చంతో అభినందించారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతూ పేద ప్రజలకు నిరంతరం ఆదాల సేవలందిస్తున్నారని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆదాల మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నూనె వివరించారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించే ప్రభాకర్ రెడ్డి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.

# పేదలకు సహాయం చేస్తున్న కోరిడ్ సంస్థను అభినందించిన కె. వి సుబ్బారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం కురిటి సమస్త ఆధ్వర్యంలో కావలి చుట్టుపక్కల పేద గ్రామాలైన పేపర్ల వారిపాలెం, కాంట్రగుంట లోని నివసిస్తున్న నిరుపేదలకు. కోరిడ్ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రేడియాలజిస్ట్ ఉలవపాడు లో పనిచేస్తున్న కివి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ జైపాల్ రావెల వారి సమక్షంలో ఈ వస్త్రధానాన్నికె.వి చేతుల మీదగా అందించారు. అనంతరం కె.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పేద గ్రామాలలో కొరిడ్ సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. గతంలో కూడా ఈ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు,ఎంతో మందికి ఉపాధి కల్పించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం కొరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతంసునీల్రాజ్ వారి సిబ్బంది పాల్గొన్నారు

# బ్రోంకోస్కోపిక్ క్రయో ఊపిరితిత్తుల బయాప్సీ మరియు ట్యూమర్ డి బాల్ కింగ్.




## అరుదైన వైద్యచికిత్సలకు వేదిక గా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ .

**నెల్లూరు,మేజర్న్యూస్:** దతిరుపతికి చెందిన రమాదేవి (34) ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్స్ కి చికిత్స కోసం వచ్చింది. ఆమె ఆసుపత్రిలోని కన్సల్టెంట్ క్లినికల్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి ని కలిసి తన ఆరోగ్య పరిస్థితిని వివరించింది.

ఆమెను పరీక్షించిన డాక్టర్ కౌశిక్ రెడ్డి ఆమె ఊపిరితిత్తులు బాగా దెబ్బతిని ఉన్న విషయాన్ని గుర్తించారు. వెంటనే ఆమె బంధువులకు ,కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపారు. ఆమెకు చికిత్స కష్టతరం అయినప్పటికీ డాక్టర్ చాలెంజింగ్ గా తీసుకొని అవసరమైన చికిత్స అందించి ఆమెను ప్రాణాపాయం నుండి కాపాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రమాదేవి తనవద్దకు ఆయాసం ,దగ్గు,బరువుతగ్గడం, వంటి సమస్యలతో వేరే వారు సిఫారసుతోవచ్చారు. రాగానే ఎక్సరే,స్కాన్ ,తీ సి ఉన్నదాన్ని చూసాను.ఆ తర్వాత మేము ,బ్రాంకో స్కోపి తీయడం జరిగింది.అందులో ఆమెకు ఊపిరితిత్తులకుపోయే పైప్ లో అడ్డుగా ఒక చిన్న గడ్డ వున్నది గుర్తించారు.ఈవిషయాన్ని ఆమెకు చెప్పగా చికిత్స చేయించుకునేందుకు వారు ధైర్యం చేసారు. దీనిని మనం ' బ్రోంకోస్కోపిక్ క్రయో ఊపిరితిత్తుల బయాప్సీ మరియు ట్యూమర్ డి బాల్ కింగ్ 'అంటాము. ఇది అంతా,బ్రాంకో స్కోపి తీసి ఎండోస్కోపీ ద్వారానే చేసాము.అయితే ఇలాంటి వైద్య చికిత్సలు చెన్నై,హైదరాబాద్,బెంగుళూరు వంటి మహా నగరాలలో చేస్తుంటారు.మొట్ట మొదటిగా నెల్లూరు మెడికవర్లో తాము ఇలాంటి అరుదైన చికిత్స చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు రోగి పూర్తి ఆరోగ్యంగా వున్నారని డాక్టర్ కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. తదుపరి చికిత్సలకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాము. అని వివరించారు. ఈ సందర్భంగా రమాదేవి ఆమె తల్లి మాట్లాడుతూ తమకు వైద్యంచేసి వ్యాధి నయం చేసిన డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి కి,ఆసుపత్రి సిబ్బందికి తమ కృత్జ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ఎంపీ ఆదాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కిల్లివేటి



**నెల్లూరు,మేజర్న్యూస్:** నూతన సంవత్సరం 2024 సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈమెరకు సోమవారం ఎంపీ ఆదాల కార్యాలయంలో ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వంగా కలసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్యను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కిల్లివేటి సంజీవయ్య నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్యశాలను సందర్శించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి క్రిస్టియన్ పేట లో ఇటీవల నూతనంగా నిర్మించిన రవికాంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి సందర్శించారు. నూతనంగా ఇటీవల ప్రారంభించిన సమయంలో అందుబాటులో లేనందువలన సోమవారం సందర్శించారు కావ్య కృష్ణారెడ్డికి డాక్టర్ దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. పుష్పగుత్యానిచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి దంపతులతో మాట్లాడుతూ, కావలి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు.

## టిడిపి వార్డ్ ఇంచార్జ్ శానంహరిని పరామర్శించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం 18 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శానంహరి ఇటీవల కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చారు విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఉదయం శానంహరి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను వాడికి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని త్వరలో కోలుకోవాలని ఆయన తెలిపారు.

## మాగుంటను కలిసిన పంగావెంగల్ రెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు అభిమాని అయిన పంగావెంగర్రెడ్డి సోమవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారితో కొద్దిసేపు మాట్లాడారు.

## సురే కుటుంబాన్ని పరామర్శి ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో ఇటీవల వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ పెంచల్ రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి అనారోగ్య కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనారోగ్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.